క్లుప్తంగా

నారాయణవనంలో నేడు రాజేష్ ప్రచారం

నారాయణవనం: మండలంలోని తిరువట్యం పంచాయతీలో శుక్రవారం ఉదయం 7 గంటలకు వైఎస్సార్ సీపీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ మండల కన్వీనర్ సారకాయలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వలంటీర్ల రాజీనామా



ఎంపీడీఓ గిడ్డయ్యకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

ఏర్పేడు: ప్రజలకు నిరంతరం సేవలు అందించే తమపై టీడీపీ అండ్ కో చేస్తున్న వ్యాఖ్యలను నిరసిస్తూ మండలంలోని మేర్లపాకకు చెందిన 8 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. గురువారం మేర్లపాక సచివాలయ పరిధిలోని కిరణ్, అనిల్, మునిరాజా, పెంచల్‌రెడ్డి, మౌనిక, చంద్రిక, సుధాకుమారి, బాలమునెమ్మ తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ గిడ్డయ్యకు అందజేశారు.

పల్లికొండేశ్వరస్వామి సేవలో ఎన్నికల పర్యవేక్షణ అధికారి



అరవింద్ సాల్వేకు ప్రసాదాలు అందజేస్తున్న ప్రధాన అర్చకులు

నాగలాపురం: మండలంలోని సురుటుపల్లిలో ఉన్న పల్లికొండేశ్వర స్వామి వారిని తిరుపతి జిల్లా ఎన్నికల పర్యవేక్షణాధికారి అరవింద్ సాల్వే దర్శించుకున్నారు. ఆయనకు ఆలయాధికారులు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ ప్రదోష మండపంలో ఆయనకు అర్చకులు ఆశీర్వచనం పలికి, స్వామివారి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం అందజేశారు. ఆయన వెంట పుత్తూరు డీఎస్పీ శ్రీనివాసులు, సత్యవేడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దివాకర్‌రెడ్డి, నాగలాపురం ఎస్‌ఐ ఓబయ్య ఉన్నారు.

కార్యకర్తకు పరామర్శ



రమణను పరామర్శిస్తున్న నాయకులు

శ్రీకాళహస్తి (తొట్టంబేడు): శ్రీకాళహస్తి మండలం ఎర్రమరెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త డీపీ రమణ ద్విచక్ర వాహనంపై నుంచి పడడంతో కాలుకు తీవ్రగాయమైంది. చికిత్స అనంతరం రెడ్డిపల్లిలోని స్వగ్రామానికి చేరుకున్న రమణను గురువారం మండల పార్టీ అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి, బియ్యపు గోవిందరెడ్డి పరామర్శించారు. వారి వెంట వైస్ ఎంపీపీ భానుమూర్తి యాదవ్, వెంకటేష్ నాయుడు, అంకయ్య, రఘుకేశవ రెడ్డి, కృష్ణయ్య, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ మండల మహిళా కార్యదర్శిగా స్వర్ణలత

రేణిగుంట: వైఎస్సార్‌సీపీ రేణిగుంట మండలం మహిళా విభాగం కార్యదర్శిగా తారకరామానగర్‌కు చెందిన ఆర్.స్వర్ణలతను నియమిస్తూ బుధవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆమెకు నియామకపత్రాన్ని అందజేశారు. పార్టీ ఉన్నతి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. తనపై నమ్మకంతో మండలస్థాయి పదవిలో నియమించినందుకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డికి రుణపడి ఉంటానని స్వర్ణలత అన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి



ప్రచారం చేస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: ప్రజా సంక్షేమ పాలన కోసం మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని 25, 26 వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని, మరోమారు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ఆయనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మైనంపాటి మస్తాన్, ధన, కల్యాణ్, గుమ్మడి బాలకృష్ణయ్య, కొత్తపాటి ఈశ్వర్‌రెడ్డి, కొండూరు నరసింహులు, పగడాల రాజు, కంఠా ఉదయ్‌కుమార్, వెంకటేశ్వరరావు, మొగరాల గణేష్, ఉత్తరాది శరవణకుమార్, పీఎం చంద్ర, తీగల చిన్న, పసల కుమారస్వామి, మాతయ్య, కొల్లూరు హరినాథ్‌నాయుడు, పాండు, ఆవుల శ్రీనివాస్, పులి రామచంద్ర పాల్గొన్నారు.

నివాళులు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఒప్పంద ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న అద్దంకి నరసింహులు బుధవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పాలకమండలి చైర్మన్ కొండమిట్టలోని వారి స్వగృహానికి చేరుకుని నరసింహులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా తెట్టు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఎన్టీఆర్ నగర్ పురపాలకసంఘ హెచ్‌ఎం దావాల జయరామ్ మృతదేహానికి నివాళులు అర్పించారు.

ఏర్పేడు యూనియన్ బ్యాంకు వద్ద లబ్ధిదారుల నిరీక్షణ





బుచ్చినాయుడుకండ్రిగలో బ్యాంకు వద్ద పింఛన్ నగదు కోసం పడిగాపులు కాస్తున్న అవ్వాతాతలు



మాపై ఇంత కక్ష ఎందుకు బాబు..!

- మా ఉసురు తగిలి కొట్టుకుపోతావు అంటూ చంద్రబాబుపై వృద్ధుల శాపనార్థాలు
- బ్యాంకుల వద్ద పడిగాపులు
- మాకెందుకు ఈ ఖర్మ అంటూ నిట్టూర్పు
- ఎండలో రాలేక.. పింఛన్ డబ్బు కోసం బ్యాంకుల వద్ద వృద్ధుల పాట్లు



రేణిగుంటలోని ఓ బ్యాంకులో వద్ద వేచి ఉన్న వృద్ధులు

రేణిగుంట: పింఛను కోసం పండుటాకులు పడుతున్న అవస్థలు బాబు పాలన కష్టాలను గుర్తు తెస్తున్నాయి. మొన్నటి వరకు నేరుగా వలంటీరు నేరుగా ఇంటికి వచ్చి సూర్యోదయం కంటే ముందు పింఛను మొత్తం చేతిలో పెడితే.. మురిసిపోయిన బోసినవ్వులు నేడు మాయమయ్యాయి. వలంటీర్లపై కక్ష కట్టిన దుష్టచతుష్టయం ఫిర్యాదులతో ఎన్నికల సంఘం వలంటీర్ల సేవలను ప్రజలకు దూరం చేయడంతో పింఛనుదారుల అగచాట్లు అరణ్యరోదనగా మారాయి. మళ్లీ చంద్రబాబు పాలనలోని దుర్దినాలను గుర్తు చేసుకుంటూ పింఛనుదారులు రగిలిపోతున్నారు. బ్యాంకుల్లో బుధవారం ఉదయం నుంచి పింఛనుదారులు బారులుతీరి పడిగాపులు కాస్తున్నారు.

పింఛన్ల గణాంకాలు..		
మండలం	పింఛనుదారుల సంఖ్య	పింఛను మొత్తం(రూ.)
రేణిగుంట	6,327	1,89.81,000
శ్రీకాళహస్తి రూరల్	6,520	1,95,60,000
శ్రీకాళహస్తి మున్సిపాలిటీ	6,159	1,84,77,000
తొట్టంబేడు	4,832	1,44,96,000
ఏర్పేడు	6,534	1,96,02,000
మొత్తం	30,372	రూ.9,11,16,000

పడిగాపులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని అవ్వాతాతలు, దివ్యాంగులు పింఛన్ల కోసం గురువారం బ్యాంకుల వద్ద పడిగాపులు కాశారు. మండలంలో 5,107 మంది పింఛన్ దారులుండగా డీబీటీ ద్వారా 3,986 మందికి పింఛన్ నగదు బ్యాంకులో వేశారు. దీంతో ఉదయం నుంచి పింఛన్ కోసం పింఛన్ దారులు బుచ్చినాయుడుకండ్రిగలోని సప్తగిరి గ్రామీణ బ్యాంకు, స్టేట్ బ్యాంకు వద్ద పడిగాపులు కాశారు. 15 కిలోమీటర్లు దూరం నుంచి బ్యాంకులకు నడవలేక ఇబ్బంది పడుతూ వచ్చి, తీసుకున్నారు. ప్రతి నెలా వలంటీర్ ఇంటికి వచ్చి పింఛన్ ఇవ్వటంతో ఇబ్బంది లేకుండా ఉండేదని, చంద్రబాబునాయుడు కోర్టు వెళ్లి వలంటీర్లను తొలగించడంతో ఇబ్బంది పడుతున్నామని పింఛన్ దారులు వాపోయారు.

మేము ఏం పాపం చేశాం..



మాది రేణిగుంట. నాకు ప్రతి నెలా వృద్ధాప్య పింఛను నేరుగా ఇంటికే తెచ్చి ఇచ్చేవారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, ప్రతిపక్షాలు కుట్రలు చేసి మాకు పింఛను ఇవ్వకుండా రెండు నెలల నుంచి అష్టకష్టాలను పెడుతున్నారు. గత నెల సచివాలయానికి వెళ్లి అక్కడ పడిగాపులు కాసి తెచ్చుకున్నాం. ఈ నెల బ్యాంకులో వేశారన్నారు. రేణిగుంట సప్తగిరి గ్రామీణ బ్యాంకుకు వస్తే ఇక్కడ గంటల తరబడి వేచి ఉండి చూస్తే.. పింఛను డబ్బు పడలేదు. పంచాయతీ కార్యాలయానికి వెళ్ల అని చెబుతున్నారు. మేము ఏం పాపం చేశాం. చంద్రబాబు చేసిన పని వల్ల రెండు నెలలుగా నరకం చూపిస్తున్నారు.

– మునిరత్నం, వృద్ధాప్య పింఛనుదారుడు, రేణిగుంట

చంద్రబాబుకు పండుటాకులపై పగ



ఒకటో తేదీ తెల్లవారుజామునే వలంటీర్ ఇంటికి వచ్చి తంఛనుగా పింఛన్ ఇస్తే దర్జాగా తీసుకునేవాళ్లం. మాకు ఐదేళ్లుగా ఏ కష్టమూ తెలియలేదు. మంచి, చెడ్డలన్నీ వలంటీర్ చూసుకునేది. ఇప్పుడు ఎన్నికల పుణ్యమాని ముఖ్యమంత్రి జగన్‌పై ఉన్న కోపంతో చంద్రబాబు మనుషులు కోర్టుకు వెళ్లి వలంటీర్లను ఆపివేయడంతో ఈ రోజు పింఛన్ రాలేదు. చంద్రబాబుకు పండుటాకులపై పగ సాధిస్తున్నారు. గతంలో పింఛన్ తీసుకోవాలంటే పంచాయతీ కార్యాలయానికి వెళ్లి అక్కడ ఇవ్వకపోతే మరో రోజు వెళ్లి గంటల తరబడి వేచి ఉండి, తీసుకునేవాళ్లం. ఇప్పుడు మాకు మళ్లీ అదే పరిస్థితి వస్తుందేమోనని ఆందోళనగా ఉంది.

–రాజమ్మ, వితంతువు, బుచ్చినాయుడు కండ్రిగ

ఎందుకు ఏడిపిస్తున్నాడు.. ?



మాది పాగాలి గ్రామం. నా వయసు 76 ఏళ్లు. మా గ్రామం నుంచి ఏర్పేడుకు సుమారు 10 కిలోమీటర్ల దూరం ఉంది. ఐదేళ్లుగా వలంటీర్ ప్రతి నెల 1న ఉదయాన్నే మా ఇంటికి వచ్చి పింఛను ఇచ్చేది. రెండు నెలలుగా ఇవ్వట్లేదు. ఏం జరిగిందని ఇరుగు, పొరుగు వాళ్లను అడిగితే చంద్రబాబు నాయుడు చేసిన నిర్వాకం వల్లే వలంటీర్లు నగదు పంపిణీ చేయలేదని చెప్పారు. గత నెల సచివాలయం వద్ద గంటల తరబడి నిరీక్షించి పింఛన్ తీసుకున్నా. ఈ నెల బ్యాంకు వద్ద ఇస్తారని చెప్పడంతో నడవలేని స్థితిలో ఉన్న నేను ఉదయం 8 గంటలకే బ్యాంకుకు చేరుకున్నా. చంద్రబాబుకు ఎందుకు ఇలా మమ్మల్ని ఏడిపిస్తున్నాడో అర్థం కావట్లేదు.

– చినదేశమ్మ, లబ్ధిదారురాలు, పాగాలి, ఏర్పేడు

సేవ చేసే వారిని ఆదరించండి





పట్టణంలోని 21వ వార్డులో బియ్యపు పవిత్రారెడ్డిని ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేస్తున్న పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: నిత్యం ప్రజల్లో ఉంటూ సేవ చేసేవారిని ఆదరించాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె పవిత్రారెడ్డి కోరారు. పట్టణంలోని 21వ వార్డు పరిధిలో గురువారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలో అర్హులైన పేదవారికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఇక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నారన్నారు. ప్రజలు ఎప్పుడు తలుపు తట్టినా తానున్నాంటూ సాయం చేసేవారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తన తండ్రి బియ్యపు మధుసూదన్ రెడ్డికి ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మిద్దెల హరి, జయగోపాల్, చిర్రి నాగేశ్వరరావు, గోరా, సురేష్, సిరాజ్‌బాషా, మల్లికార్జున్‌గౌడ్, తలపా దామోదర్, ఫజల్, ఆదినారాయణ, జిలానీ, బావాజీ, శివ, గౌస్, పెరుమాల్, బుగ్గా హరి, సుమతి, గణేష్, ఫయాజ్, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ దొంగ హామీలను ఎవరూ నమ్మరు



మన్నసముద్రంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి

– ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి

ఏర్పేడు: చంద్రబాబు నాయుడు దొంగ హామీలను ఎవరూ నమ్మరని, ఫ్యాన్ స్పీడ్‌కు కూటమి అభ్యర్థులు కనిపించకుండాపోతారని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి అన్నారు. గురువారం ఆయన మండలంలోని మన్నసముద్రం, కృష్ణంపల్లి, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదల భవిష్యత్ మారుతుందని వివరించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని వెల్లడించారు. గతంలో ఎప్పుడూ జరగని విధంగా రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. ప్రజల ఆశీస్సులే తమ పార్టీకి శ్రీరామ రక్షన్నారు. చంద్రబాబు నాయుడు చెబుతున్న సూపర్‌సిక్స్ దొంగ హామీలను నమ్మొద్దని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులు, సర్పంచ్‌లు రాజ్యలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్ యాదవ్, మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, నాయకులు పెంచల్‌రెడ్డి, మునికృష్ణారెడ్డి, రామయ్య ఆచారి, మునిరత్నం నాయుడు, పత్రా సిద్ధయ్య, ఐతేపల్లి గురునాథం, పరమాల చంద్రశేఖర్, చెంగల్‌రాయులు, రాజులపాలెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యపు కుటుంబానికి అండగా నిలవండి



రేణిగుంటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

రేణిగుంట: ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే ప్రభుత్వమేదో విజ్ఞతతో ఆలోచించి అండగా నిలవాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి అన్నారు. రేణిగుంట పట్టణంలోని బాలాజీనగర్, రైల్వే క్వార్టర్స్, అన్నైనగర్, జ్యోతినగర్, పత్రీకులం, రజక కాలనీ, భగత్‌సింగ్ కాలనీ, బుగ్గవీధిలలో ఆమె బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి నాలుగన్నరేళ్లలో తన భర్త బియ్యపు మధుసూదన్‌రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను పంచిపెట్టారు. మరో తొమ్మిది రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి మరోమారు తన భర్తను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, వైస్ ఎంపీపీ సుజాత, జువ్వల దయాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేశం, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు రసూల్, ఖదీర్, రఫీ, హసన్ సాహెబ్, జాన్‌బాబు, ఇన్బనాథన్, ఇరానీ ఖాదర్, షబ్బీర్, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసే వారినే ఆదరించండి



ఇనగలూరులో ప్రచారం చేస్తున్న బియ్యపు ఆకర్ష్ రెడ్డి

శ్రీకాళహస్తి (తొట్టంబేడు): ఎన్నికలు వస్తే ప్రజల ముందుకు వచ్చే నాయకున్ని కాకుండా నిరంతరం ప్రజలతో ఉండే నాయకుడినే ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పాటు ప్రజలకు అండగా నిలిచింది మన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాత్రమేనని గుర్తుచేశారు. అందుకే ఆయనను మరోమారు ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజ రెడ్డి, నాయకులు జడపల్లి పాపయ్య, సీతారామయ్య, రాధాకృష్ణ, బాలయ్య, సుబ్బరామిరెడ్డి, శివకృష్ణ, చంద్ర, రమేష్ యాదవ్, సురేంద్ర యాదవ్, చెంగల్రాయులు, చెంచమ నాయుడు, గుణ, రేపల్లి మల్లి మొదలియార్ తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి.. అండగా ఉంటా



కంచనపుత్తూరులో కరపత్రాలు అందజేసి ప్రచారం చేస్తున్న నూకతోటిరాజేష్

- అడుగడుగునా నూకతోటికి బ్రహ్మరథం
- జగనన్న పాలనలో అన్ని వర్గాలకు మేలు



కంచనపుత్తూరులో గజమాలతో రాజేష్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

బుచ్చినాయుడుకండ్రిగ: తనని ఆదరిస్తే అందరికీ అండగా ఉంటానని వైఎస్సార్ సీపీ సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. ఆయన గురువారం మండలంలోని నెల్లిమానుకండ్రిగ, కంచనపుత్తూరు, నెరిణికండ్రిగ, కరకంబట్టు, కారణిమిట్ట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు కంచనపుత్తూరు గ్రామంలో అడుగడుగునా హారతులు పడుతూ, పూలవర్షం కురిపిస్తూ ప్రజలు స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఇంటింటికీ వెళ్లి నవరత్నాల కరపత్రాలను అందజేసి, తనకు ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చారని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించి, ఘన విజయాన్ని అందించి, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి అడుగు ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగిందని, ఇలాంటి సంక్షేమ పాలన మళ్లీ కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ప్రజలందరూ ఆశీర్వదించాలని తెలిపారు. మీకు సేవ చేసేందుకే వచ్చానని చెప్పారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, తనతోపాటు, వైఎస్సార్‌సీపీ తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి గురుమూర్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీడీపీ మేనిఫెస్టోను అమలు చేసిన చరిత్ర ఎప్పుడు లేదని, అధికారం కోసం చెప్పడం తర్వాత మోసం చేయడం టీడీపీ నేత చంద్రబాబు నైజమని విమర్శించారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజక వర్గ జేసీఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు అరణి సుధాకర్‌రెడ్డి, మునిరెడ్డి, బొర్రా మాధవీరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హరనాథరెడ్డి, ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీలు మున్నెమ్మ, మునికృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు జొన్నల గోపాల్‌రెడ్డి, రవిరెడ్డి, సాయినాయుడు, మణినాయుడు, గెడితొట్టి గురవయ్య, గురునాథం, సురుటుపల్లి దేవస్థానం సభ్యుడు అజయ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు స్వప్న, చంద్రయ్య, ఎంపీటీసీ సభ్యులు బత్తల పుట్టయ్య, రవి, జేసీఎస్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, నాయకులు గురవయ్య, సిద్ధేశ్వర్, కోటేశ్వరరావు, చంద్రశేఖర్, రమణయ్య, ఇమామ్‌బాషా, కిరణ్ యాదవ్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో జై భీమ్ ఫౌండేషన్ సభ్యుల చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన జైభీమ్ ఫౌండేషన్ సభ్యులతో నూకతోటి రాజేష్

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కంచనపుత్తూరు గ్రామంలో గురవయ్య, సిద్ధేశ్వర్ ఆధ్వర్యంలో గురువారం సత్యవేడు సమన్వయకర్త నూకతోటి రాజేష్ అధ్యక్షతన జైభీమ్ ఫౌండేషన్ సభ్యులు క్రాంతి, హరీష్, సాయి, రాజేష, పండు, ఆదర్‌తోపాటు 100 మందికి పైగా వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి నూకతోటి రాజేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జైభీమ్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలను గుర్తించి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నామని చెప్పారు. రాబోవు ఎన్నికల్లో చిత్తశుద్ధితో పని చేసి నూకతోటి రాజేష్‌ను గెలిపించి, జగనన్నను సీఎం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరణిసుధాకర్‌రెడ్డి, వేలూరు రాకేష్, హరనాథరెడ్డి, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా అష్టోత్తర శత శంఖాభిషేకం





గురుదక్షిణామూర్తికి అభిషేకాలు నిర్వహిస్తున్న అర్చకులు, కలశానికి పూజలు చేస్తున్న వేదపండితులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తికి గురువారం శాస్త్రోక్తగా అష్టోత్తర శత శంఖాభిషేకం నిర్వహించారు. నవగ్రహాల్లో ఐదో గ్రహమైన బృహస్పతి మేషరాశి నుంచి వృషభ రాశిలోకి సంక్రమణ చెందిన సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామినాథన్ గురుకుల్, ఆలయ ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్ ఆధ్వర్యంలో వేదపండితులు గురుదక్షిణామూర్తి ఉత్సవ విగ్రహాన్ని కొలువు దీర్చారు. అనంతరం కలశపూజలు, హోమపూజలు నిర్వహించారు. అనంతరం 108 శంఖాలతో అభిషేకాలు జరిపారు. ఆ తరువాత గురుదక్షిణామూర్తిని విశేషంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈఓ ఎస్వీ నాగేశ్వరరావు, పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.